క్లుప్తంగా

యోగా నిత్య జీవితంలో ఓ భాగం



అర్బన్ పార్కు ఆవరణలో యోగాసనాలు వేస్తున్న యోగసాధన సమితి సభ్యులు

నర్సాపూర్: మనిషి నిత్య జీవితంలో యోగా ఒక భాగమని యోగా గురువు, నిత్య జీవన యోగా సాధన సమితి అధ్యక్షుడు బాచంపల్లి సురేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని అర్బన్‌పార్కు ఆవరణలో యోగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణానికి ఆనుకొని ఉన్న అటవీ ప్రాంత వాతావరణాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఎంఈఓ బుచ్చానాయక్, లయన్స్‌క్లబ్ చైర్మన్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్ అందజేత



విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): చదువులో రాణిస్తున్న విద్యార్థులకు రాష్ట్ర వంజరి సంఘం నుంచి అందిస్తున్న ప్రోత్సాహం ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర వంజరి సంఘం నాయకుడు గౌరీశంకర్ అన్నారు. శివ్వంపేటకు చెందిన వంజరి మేఘన పదవ తరగతిలో మెరిట్ మార్కులు సాధించినందుకు గాను రాష్ట్ర వంజరి సంఘం పదివేల ప్రోత్సాహక ఆదివారం విద్యార్థినికి అందజేశారు. స్కాలర్‌షిప్ మంజూరుకి కృషి చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశంకు జిల్లా అధ్యక్షుడులు బోడిక పోచయ్య, నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ



ఇన్సూరెన్స్ చెక్కులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. మెదక్ మండలంలోని రాజ్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ అన్నమార్గం సిద్ధిరాములు, హవేళిఘనపూర్ మండలం షమ్నాపూర్ గ్రామానికి చెందిన సిద్దిరాములు ఇటీవల ప్రమాదవశాస్తూ పిడుగు పడి చనిపోయారు. ఈ ఇద్దరు బీఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ ఇన్సూరెన్స్ చేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికీ రూ.2 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలకు ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, ఆంజనేయులు, లావణ్యరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



ఆర్థిక సాయం అందిస్తున్న శ్రీనివాస్‌నాయక్

హవేళిఘణాపూర్(మెదక్): ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి అకస్మాత్తుగా మృతి చెందిన సుల్తాన్‌పూర్ తండాకు చెందిన వసురాం కుటుంబానికి డాక్టర్ మోహన్‌నాయక్ ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను అందజేసి, ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో శ్రీనివాస్, తరుణ్, వినోద్, భాస్కర్, భీమ్లా, చందిరాంనాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డకు పెద్దపీట

కొల్చారం(నర్సాపూర్): పీసీసీ నూతన అధ్యక్షుడిగా మహేశ్ కుమార్‌గౌడ్‌ను పార్టీ నియమించి, బీసీ బిడ్డకు పెద్దపీట వేశారని మండలాధ్యక్షుడు మల్లేశం గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో నూతన అధ్యక్షుడిగా బాధ్యలు చేపట్టే కార్యక్రమానికి మండలం నుంచి ఆ పార్టీకి చెందిన శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాయి. వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రానికి చేరుకొని, అక్కడి నుంచి హైదరాబాద్‌కు వాహనాల్లో తరలి వెళ్లారు.



కౌడిపల్లి(నర్సాపూర్): వెంకట్రావ్‌పేటలో వినాయకుడి శోభాయాత్ర



టేక్మాల్‌లో..

గౌరీపుత్ర వినాయకా.. నమోస్తుతే

నర్సాపూర్: పట్టణంలోని పలు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. పట్టణంలోని శివాలయం, ధర్మశాల, ఛత్రపతి యువసేన, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, యాదవ సంఘంతో పాటు పలు కాలనీల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు మండపాల నిర్వాహకులు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లడ్డును వేలం వేశారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో పట్టణంలోని వీధుల్లో ఊరేగించి రాయరావు చెరువులో నిమజ్జనం చేసేందుకు తీసుకుపోయారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని అన్ని గ్రామాల్లో కొలువైన వినాయక మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లితో పాటు వెంకట్రావ్‌పేట తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జన శోభాయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వెంకట్రావ్‌పేట వర్తక సంఘం ఆధ్వర్యంలో వినాయకుడి శోభాయాత్రను నిర్వహించి, ఏడుపాయలలో నిమజ్జనం చేశారు.

రేగోడ్‌లో..

రేగోడ్(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. రేగోడ్‌లోని దుర్గమ్మ ఆలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి సమీపంలో చెరువుల్లో నిమజ్జనం చేశారు. మర్పల్లిలో సిద్ధివినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో దుర్గమ్మ ఆలయ నిర్వాహకులు, నోబుల్‌యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆటపాటలతో నిమజ్జనం



శివ్వంపేట(నర్సాపూర్): ఎదుల్లాపూర్‌లో..

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహాలను ఉంచి ఆటపాటలతో ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. అంతకుముందు గ్రామాల్లో స్వామివారి లడ్డూ వేలంపాటలను నిర్వహించారు. సంగాయిపేట గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణపతి లడ్డూను వేలంపాటలో గ్రామానికి చెందిన మన్నె శేఖర్ రూ.57 వేలకు దక్కించుకున్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

అంగరంగ వైభవంగా వినాయకుడి కల్యాణం

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట సీతారామ కాలనీలో సిద్ధిబుద్ధి సమేత వినాయక కల్యాణం అంగరంగ వైభవంగా చేశారు. సీతారామ కాలనీ గణేశ్ మండపం వద్ద ఆదివారం పూజల్లో భాగంగా వినాయకుడి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక కుంకుమార్చన

పెద్దశంకరంపేట(మెదక్): వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆయా మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం స్థానిక తిరుమలాపూర్ కాలనీలో మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు.

ఘనంగా వినాయక నవరాత్రి పూజలు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామంలో పురాతనమైన సిద్ధివినాయక దేవాలయం వద్ద పండితులు వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో హోమం, అభిషేకాలు, తదితర పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం వేడుకలను అంగరంగ వైభవంగా చేశారు.

నర్సాపూర్‌లో గణపతికి చప్పన్ భోగ్

నర్సాపూర్: పట్టణంలోని పదో వార్డులో ధర్మసేన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చప్పన్ భోగ్ పేరుతో 56 ర కాల మిఠాయిలతో నైవేద్యం సమర్పించారు.



రేగోడ్(మెదక్): వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



నర్సాపూర్‌లోని శివాలయంలో వినాయకునికి పూజలు చేస్తున్న అర్చకుడు



నర్సాపూర్‌లో గణేశుడికి నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్ సిద్ధివినాయకుడి ఆలయం వద్ద ..



చేగుంట సీతారామ కాలనీలో వినాయక కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వీహెచ్‌పీ నూతన కార్యవర్గం ఎన్నిక



మండల వీహెచ్‌పీ నూతన కార్యవర్గ సభ్యులు

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో శిశు మందిరంలో విశ్వ హిందూ పరిషత్, అనుబంధ సంఘ క్షేత్రం భజరంగ్ దళ్ పెద్దశంకరంపేట ప్రఖండ, ఖండ సమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా సంఘటన మంత్రి పుట్టి మల్లేశం నియమించారు. ప్రఖండ అధ్యక్షుడిగా కన్నయ్యగారి శివశంకర్, ఉపాధ్యక్షుడిగా జిన్నా సాయిరాం, దాదిగారి సురేశ్, ప్రధాన కార్యదర్శి గాండ్ల ప్రవీణ్, మండల ఖండ సమితి అధ్యక్షుడిగా కాజిపల్లి సంతోష్ కుమార్ వీరితో పాటు నూతన కార్యవర్గాన్ని కూడా నియమించారు. భజరంగ్ దళ్ నూతన ప్రఖండ సంయోజక్ గా చాకలి రాము, సహ సంయోజక్ గా చందుబట్ల సిద్ధు, గో సంరక్షక్‌గా అనిల్ కుమార్ నియమితులయ్యారు.

క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలి

మనోహరాబాద్(తూప్రాన్): ఎస్సీ రిజర్వేషన్ సమన్యాయంలో భాగంగా క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలని దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్దార్థ డిమాండ్ చేశారు. దళిత సమన్యాయ పాదయాత్రలో భాగంగా ఆదివారం మండలం కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని దండుపల్లి గ్రామానికి చెందిన ఎంఆర్పీఎస్ నాయకులు మరాఠి రాజు ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు పొంది 3 శాతం మంది దనవంతులుగా మారారన్నారు. కాగా వెనుకబడిన వాడు వేనకాలే ఉన్నాడన్నారు. అందులో భాగంగా క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేస్తే దళితులకు సమన్యాయం దక్కుతుందన్నారు. వీరి వెంట దళిత వికాస సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు నగేష్,దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిద్దార్థ

కుల బహిష్కరణ ఆరోపణల్లో నిజంలేదు : ఎస్‌ఐ రాజు

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో, మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో కుల బహిష్కరణ చేసినట్లు వస్తున్న ఆరోపణల్లో నిజంలేదని ఎస్‌ఐ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే కులానికి చెందిన రెండువర్గాల మధ్య జరిగిన గొడవల కారణంగా ఒక వర్గం వారు మరోవర్గంపై అసత్య ఆరోపణలు చేసినట్లుగా తమ విచారణలో తేలిందన్నారు. వారం రోజుల క్రితం కొప్పులపల్లిలో ఇరువర్గాల మధ్య జరిగిన గొడవపై మాల్ల కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుమేరకు గ్రామానికి చెందిన మాల్ల నాగరాజు, ప్రవీణ్, మహేశ్, నరేష్, శివయ్య, జీడిపల్లి గ్రామానికి చెందిన అఖిల భర్త దేవేందర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

మన సంస్కృతి, సంప్రదాయాలకు గుర్తింపు

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత



చైర్మన్ సుజాత, నర్సారెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): ప్రపంచదేశాల్లో మన సంస్కృతి, సంప్రదాయలకు ప్రత్యేక గుర్తింపు దుక్కుతోందని, ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నవరాత్రోత్సవాలు అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. ఆదివారం జగదేవ్‌పూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా లక్ష పుష్పార్చన నిర్వహిచారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాభావం, ధాతృత్వం ఆర్యవైశ్యులకే సొంతమన్నారు. జగదేవ్‌పూర్‌లో వెంకటేశ్వర ఆలయాభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ హరినాథ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన వెంకట్ చేపలవేటకు వెళ్లి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి సానీక్ష ఫౌండేషన్ రూ.5 వేల నగదు, నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో సానీక్ష ఫౌండేషన్ శివ, డాక్టర్ మోహన్‌నాయక్, శ్రీనివాస్, తరుణ్ పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



కౌడిపల్లి(నర్సాపూర్): తునికి నల్లపోచమ్మకు పూజలు చేస్తున్న భక్తులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం దేవాదయ శాఖ ఇన్‌స్పెక్టర్, ఆలయ ఇన్‌చార్జి ఈఓ రంగారావు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చన చేయించారు. బోనాలు తీసి, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో పాటు వాహనాలకు పూజలు చేయించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

చాముండేశ్వరి అమ్మవారి కుంకుమార్చన

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ శివారులో మంజీరా తీరంలో వెలసిన చాముండేశ్వరి అమ్మవారికి ఆదివారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారికి అర్చకులు కుంకుమార్చనలు చేశారు.

పుస్తక పఠనంతో మేధాశక్తి

ఎస్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫణికుమార్

కౌడిపల్లి(నర్సాపూర్): పుస్తక పఠనంతో మేధాశక్తి పెరుగుతుందని ఎస్టీగురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫణికుమార్ అన్నారు. ఆదివారం కౌడిపల్లిలోని ఎస్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో లైబ్రేరియన్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులలో చదువుకునే ఆసక్తిని పెంచేందుకు పుస్తక ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో డిక్షనరీ, వ్యాకరణం, కథలు, చరిత్ర పుస్తకాలు, సైన్స్, విజ్ఞానం, వినోదం, సామాజిక మనోవికాసం, ఆటలు తదితర పుస్తకాలు ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవడం ద్వారా ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ, భరత్, రజిత, రవీందర్, లక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కౌడిపల్లి ఎస్టీ గురుకుల పాఠశాలలో పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

సేవారత్న అవార్డుల అందజేత



అవార్డును అందుకుంటున్న అశోక్‌గౌడ్



సేవారత్న అవార్డు అందుకున్న రియాజుద్దీన్

నర్సాపూర్: మండలంలోని రెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్‌కు ఓ సంస్థ సేవా రత్న అవార్డు అందజేశారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సంస్థ ప్రతినిధులు అశోక్‌గౌడ్‌కు ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సేవా రత్న అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవార్డు రావడంతో తనపై బాధ్యతలు మరింత పెరిగాయని అశోక్‌గౌడ్ చెప్పారు.

రియాజుద్దీన్‌కు సేవా రత్న అవార్డు

మెదక్ మున్సిపాలిటీ: మెదక్‌కు చెందిన జర్నలిస్ట్, ప్రెస్‌క్లబ్ సంయుక్త కార్యదర్శి, టీయూడబ్ల్యూజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రియాజుద్దీన్ సేవా రత్న అవార్డ్‌కి ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సేవారత్న అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజేయూ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి యూసుఫ్ అలీ, ఉపాధ్యక్షులు సయ్యద్ సబ్దర్ అలీ అభినందనలు తెలిపారు.



మెడల్స్‌తో రాయిలాపూర్ విద్యార్థులు

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కరాటేలో ప్రతిభ కనబర్చారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా బానూర్‌లో జరిగిన పవర్ డ్రాగన్ షటోకెన్ కరాటే పోటీల్లో రాయిలాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ధనుశ్రీ, పల్లవి, భావన, అర్చన, కృష్ణవేణి, మనోజ్ రాజ్, ప్రవీన్ వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చి చాంపియన్‌షిప్, మెడల్స్ సాధించినట్లు కరాటే మాస్టర్ భూపాల్, పీఈటీ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

దళితులు మొక్కితే తప్పేంటి..?

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

హవేళిఘణాపూర్(మెదక్): దళిత మహిళలు వినాయకుడికి దండం పెట్టుకుంటే తప్పేంటని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ ప్రశ్నించారు. ఆదివారం మండలంలోని శమ్నపూర్ గ్రామాన్ని చెందిన దళిత బహుజన ఫ్రంట్, మానవ హక్కుల వేదిక బృందం సందర్శించారు. వినాయకుడిని మొక్కడానికి వెళ్లిన దళిత మహిళలను కులం పేరుతో దూషించి దాడి చెసిన సంఘటనపై వివరాలను తెలుసుకొని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ వద్ద వినాయకుడిని మొక్కి కొబ్బరికాయ కొట్టడానికి వెళ్లగా.. అదే గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి, యాదవరెడ్డి, పట్నం చంద్రశేఖర్ అడ్డుకొని కొబ్బరికాయ కొట్టనివ్వలేదని ఆరోపించారు. ఈ సంఘటనపై బాధితులు హవేళిఘణాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కూడా కలిసి ఘటన వివరాలు తెలిపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు అహ్మద్, జిల్లా డీబీఎఫ్ అధ్యక్షుడు దుబాషి సంజీవ్, జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్, రవి బాధితురాలు భాగ్యమ్మ, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.



వివరాలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

చిత్తడిగా చండి రోడ్డు

శివ్వంపేట(నర్సాపూర్): చిన్నపాటి వర్షానికి ప్రధాన రోడ్డు చిత్తడిగా మారుతుంది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూప్రాన్ - నర్సాపూర్ హైవే నుంచి చండి గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు బస్టాండ్ వద్ద బురదమయంగా మారింది. చౌరస్తా వద్ద ఏర్పడిన గుంతల వల్ల చిన్నపాటి వర్షం కురిస్తే అందులో నీరు చేరి రాకపోకలకు ప్రజలు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుంది. బురదరోడ్డుతో పలువురు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడి గాయలైన సంఘటనలు చోటు చేసుకున్నాయని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు స్పందించి పాడైపోయిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరారు.

